
# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

ISO 9001:2015 Certified Service Organization    రిజిస్టర్డ్ నెం.113/2024

# వార్తా వాహిని

2025 జనవరి నెల కాపీ

నెలవారీ పత్రిక



An.Vasavi Jagruti*VJF
Dr.తిరివీధి వేణుగోపాల్
Founder President

## ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలిపిన VJI ప్రెసిడెంట్

## వాసవి జాగృతి క్లబ్‌లలో సంక్రాంతి సంబరాలు

## వాసవి జాగృతి వారి భరోసా

## అనకాపల్లి, కృష్ణా జిల్లాలలో నూతన క్లబ్‌ల ఆవిర్భావం



మన సంస్థ యొక్క సోషల్ మీడియాను ఫాలో అవ్వండి

Vasavi Jagruti International

అడ్రస్ :
వాసవి జాగృతి ఇంటర్నేషనల్
17-175, ఇంద్రప్రస్థ, ఏలూరు.

సంప్రదించవలసిన ఫోన్ నెం : 9281044599, 9281144599

VASAVI JAGRUTI INTERNATIONAL
Regd no.113/2024

# శ్రీ వాసవీ ప్రార్థనా గీతం

ఓ జగజ్జననీ, శ్రీ వాసవీ, హే విశ్వరూపిణీ, కరుణ వాహినీ,
ఓ కరుణ వాహినీ
జయ జయ జయహే వాసవీ, జయహో జయ వాసవీ
జయ గీతిక పాడుతూ, జన జాగృతి చేయనీ... ॥ ఓ జగజ్జననీ ॥
సమైక్యతే బంధంగా, సేవే పరమావధిగా, సుఖ, శాంతులు ఇలలో
కలకాలం విలసిల్లగా... మానవతా, సహకారం, దాతృత్వం,
చేయూతలు నరనరాన ప్రవహించి... జగతి ప్రగతి వికసించగా
నీవే ఆలంబనగా, నీ నామమే స్ఫూర్తిగా, శంఖమూది
ప్రపంచ జాగృతి స్వరమే పలికించగా...
ఓ జగజ్జననీ శ్రీ వాసవీ, హే విశ్వరూపిణీ, కరుణ వాహినీ,
ఓ కరుణ వాహినీ
జయ జయ జయహే వాసవీ, జయహో జయ వాసవీ
జయ గీతిక పాడుతూ, జన జాగృతి చేయనీ...*

రచన : "కవిరత్న" డా॥చింతల శ్రీనివాస్ **

VASAVI JAGRUTI INTERNATIONAL
Regd no.113/2024

## ప్రతిజ్ఞ

విశ్వమాత శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి బిడ్డలం అయిన మేము నిస్వార్ధ చింతనతో, నిష్పక్షపాతంగా సమాజ శ్రేయస్సుకై కృషి చేస్తూ కుల, మత, ప్రాంత, వర్గాలతో సంబంధం లేకుండా అందరికీ సేవలు అందిస్తూ స్నేహ, సేవ భావాలను పెంపొందిస్తూ ఉత్తమ నాయకులుగా ఆదర్శంగా నిలుస్తామని ఆర్యవైశ్య జాతి ఐక్యతా విలువలను జాగృత పరుస్తూ నా కుటుంబంతో కలిసి సానుకూల భావాలతో కృషి చేస్తానని నా మనస్సాక్షిగా ప్రతిజ్ఞ చేయుచున్నాను.

జైవాసవి...

రచన : An.నారాయణం తులసి స్వప్న

### వాసవి గాయిత్రి మంత్రం

ఓం వాసవాంబాయ విద్మహే:
కుసుమ పుత్రైశ్చ ధీమహి:
తన్నో వాసవి ప్రచోదయాత్

### వాసవి మూల మంత్రం

ఓమ్ హ్రీమ్ శ్రీమ్ క్లీమ్ ఐమ్ గ్లామ్
వమ్ వాసవి కన్యకే మహ్యం
సర్వ సౌభాగ్యం వాసవి దేవ్యై నమః

# VJI CHARTER GOVERNORS



**Krishna District**
An. Alamuri Amarnadh



**Guntur District**
An. Ranga Ratnasri



**Anakapalli District**
An.Sreenadhu Venkata Madhava



**West Godavari District**
An. Srikakulapu Kali Krishna



**Visakhapatnam District**
An. Badam Naga Venkata Kamala Sri



**East Godavari District**
An. Nagumalli Rajarao



**Kurnool District**
An. Bingumalla Shyam Sunder Gupta



**Prakasam District**
An. Meda Narasimha Rao



**Chittoor District**
An. Grandhe Kanakaraj Manohar

# VJI COACHES



An.Swapna Potta



An.Thanguturu Sruthi



An.Narayanam Thulasi



An.Ratnasri Ranga



An.Nadella Sreenivasulu



An.Grandhi G. Praveen



An.Sanchitha Annavarapu

# అనకాపల్లి జిల్లాలో వాసవి జాగృతి నూతన క్లబ్ అనకాపల్లి, పరవాడ, వి మాడుగుల ప్రమాణ స్వీకారాల కోలాహలం









వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా చార్టర్ గవర్నర్ ఆర్యన్ శ్రీనాథ మాధవ (మధు) గారి నాయకత్వంలో నూతన సంవత్సరంలో జనవరి 1వ తేదీన 3 నూతన క్లబ్బులను స్థాపించడం జరిగింది. అనకాపల్లి, పరవాడ, వి మాడుగుల ఈ మూడు క్లబ్బుల నాయకులకు ప్రమాణ స్వీకార కార్యక్రమం అనకాపల్లిలో YMVA హాలు నందు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్ An. వాసవి జాగృతి*VJF తిరివీధి వేణుగోపాల్, చార్టర్ గవర్నర్ An. శ్రీనాథ మధు, జిల్లా క్యాబినెట్ సెక్రటరీ An. నాగేశ్వరరావు క్యాబినెట్ ట్రెజరర్ An. సుబ్రహ్మణ్యం గుప్తా గౌరవ అతిథిగా An. డాక్టర్ సి. ఎస్ కుమార్ గారు ఆర్య వైశ్యులు, వాసవి జాగృతి సభ్యులు పాల్గొనడం జరిగింది.

కష్టాలు నిన్ను నాశనం చేసేందుకు రాలేదు. నీ శక్తి సామర్థ్యాలను బయటకు తీసి నిన్ను నీవు నిరూపించుకునేందుకే వచ్చాయి.

## అనకాపల్లి జిల్లాలో నూతన చార్టర్ గవర్నర్‌గా ఆర్యన్ శ్రీనాథు వెంకట మాధవ (మధు) నియామకం

## డిస్ట్రిక్ట్ క్యాబినెట్ టీం యొక్క ప్రమాణ స్వీకారం మహోత్సవం




వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో జనవరి 1వ తేదీన అనకాపల్లి జిల్లాలో నూతన చార్టర్ గవర్నర్ గారి నాయకత్వంలో వారి యొక్క క్యాబినెట్ టీం తో ప్రమాణస్వీకార వేడుకలు.

చార్టర్ గవర్నర్ : ఆర్యన్ శ్రీనాథ వెంకట మాధవ
క్యాబినెట్ సెక్రటరీ : ఆర్యన్ కందుకూరి నాగేశ్వరరావు
క్యాబినెట్ ట్రెజరర్ : ఆర్యన్ తమ్మన సుబ్రహ్మణ్య గుప్తా
వైస్ గవర్నర్ : ఆర్యన్ శ్రీనాథు శ్రీనివాసరావు





# VJI TRAINERS



An. N. R.C.S Nageswara Rao



An. Vutukuri Kiran Kumar



An.Nulu Mohankumar



An.S. Venkata Praveenkumar



An. Revathi Gudiguntla



An. Ranga Chandrasekhar



An. Gouri Shankar



An. Kolla Santhi



An. Dr. Vasavi Devi

## కృష్ణాజిల్లాలో వాసవి జాగృతి నూతన క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ








వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో జిల్లా V001J చార్టర్ గవర్నర్ An. ఆలమూరు అమర్నాథ గారు నాయకత్వంలో జనవరి రెండో తేదీన వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ అను నూతన క్లబ్ ను An. తోండేపు రాధ గారి అధ్యక్షతన 66 మంది శాశ్వత సభ్యులతో విజయవాడలోని రిలయన్స్ జువెలరీ మాల్ నందు అంగరంగ వైభవంగా సభ్యులందరి సమక్షంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించడం జరిగింది.


ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్ An. తిరివీధి వేణుగోపాల్ చార్టర్ గవర్నర్ An. ఆలమూరు అమర్నాథ్ జిల్లా కేబినెట్ సెక్రటరీ An. అప్పన సాయిబాబు జిల్లా క్యాబినెట్ ట్రెజరర్ An. వాకచర్ల ప్రశాంత్, డిప్యూటీ గవర్నర్ An. వనమా విశ్వేశ్వరరావు, పర్మినెంట్ ప్రాజెక్ట్ అడ్వైజర్ An. తొండేపు హనుమంతరావు గారు మరియు వాసవి జాగృతి సభ్యులు, ఆర్యవైశ్యులు పాల్గొనడం జరిగింది.


నీ మొదటి విజయం తరువాత అలక్ష్యం ప్రదర్శించవద్దు ఎందుకంటే నీ రెండవ ప్రయత్నంలో కనుక నువ్వు ఓడిపోతే నీ మొదటి గెలుపు అదృష్టం కొద్దీ వచ్చింది అని చెప్పటానికి చాలా మంది ఎదురు చూస్తూ ఉంటారు.














































కావలసిన వారు సంప్రదించగలరు:

**Vasavi Jagruti International**,17-175,Indraprastha Shantigram,Vatluru,Eluru-534007

Mobile:9281144599,9281044599

# వాసవి జాగృతి క్లబ్ జంగారెడ్డిగూడెం ప్రమాణస్వీకార మహోత్సవం






వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో పశ్చిమ గోదావరి జిల్లా చార్టర్ గవర్నర్ An. శ్రీకాకుళపు కాళీ కృష్ణ గారి నాయకత్వంలో జనవరి 5వ తేదీన ఇంటర్నేషనల్లో మొట్టమొదటి క్లబ్ An.దారా శ్రీనివాస్ అధ్యక్షతన వాసవి జాగృతి క్లబ్ జంగారెడ్డిగూడెం నూతన క్లబ్ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆర్యవైశ్య కళ్యాణమండపం, జంగారెడ్డిగూడెం నందు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్ An. తిరివీధి వేణుగోపాల్, VJI మొదటి మహిళ తిరివీధి వరలక్ష్మి, చార్టర్ గవర్నర్ An.శ్రీకాకుళపు కాళీ కృష్ణ, ఆర్య వైశ్యులు, వాసవి జాగృతి సభ్యులు పాల్గొనడం జరిగింది.




# మకర సంక్రాంతి

**మనకు పెద్ద పండుగ సంక్రాంతి. భోగి, సంక్రాంతి, కనుమ అని మూడు రోజుల పండుగ ఇది. ధనుర్మాసం ప్రారంభమైనప్పటి నుండి ప్రతి రోజూ ఉదయాన్నే ఇంటి ముంగిళ్ళలో రంగవల్లులు వేస్తూ నెలపట్టు పడతారు. ఆడపిల్లలు తెల్లవారు జామునే లేచి అవు పేడతో గొబ్బెమ్మలను పసుపు కుంకుమలతో,పలురకాల పూజలతో పూజిస్తారు. సంక్రాంతి పండుగతో గొబ్బెమ్మలు పెట్టడం ముగిస్తారు. కనుమ రోజు రథం ముగ్గుతో నెలపట్టు విడుస్తారు.**






భోగి పండుగ రోజు ఇండ్ల ముంగిట్లో భోగి మంటలు వేసి ఆ మంటలలో పనికిరాని పాత వస్తువులను కల్చివేస్తారు. అడవారు పసిపిల్లలను దీవించి తల పై భోగి పళ్ళు (రేగుపళ్ళు) పోస్తారు. రెండవరోజు సంక్రాంతి. ఆ రోజు సూర్యోదయానికి ముందే నల్ల నువ్వుల పిండితో శరీరానికి నలుగు పెట్టి తలంటి స్నానం చేయాలి. శివాలయమునకు వెళ్ళి శివునికి అమృతాభిషేకం చేయించాలి. (ఆవునెయ్యితో) తరువాత మధ్యాహ్నమునకు ముందే తనకు తోచిన రీతిలో దానధర్మాలు చేస్తే ఎక్కువ పుణ్యం వస్తుంది.మూడవరోజు కనుమ. ఇది వ్యవసాయం చేయు రైతులకు ఎక్కువ ప్రీతి. సూర్యోదయానికి పూర్వమే నిద్రలేచి, తన పాడి అవులను,పశువులను శుభ్రంగా కడిగి పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. తరువాత పాలతో పాల పొంగలిని వండి తమ తమ కుల దైవాలకు ఆ పశువుల శాల లోనే నైవేద్యం పెట్టి తరువాత తమ పొలాల సరిహద్దుల్లో చల్లుతారు. దీనినే పొలివేయుట అంటారు. ఈ పొలి రకరకాల ఆచారాలతో తమకు తోచిన విధంగా జరుపుకుంటారు.

## సంక్రాంతి సంబరాల్లో భాగంగా వాసవి జాగృతి క్లబ్ జంగారెడ్డిగూడెం వారు ముగ్గుల పోటీలు నిర్వహించారు.











వాసవి జాగృతి క్లబ్ జంగారెడ్డిగూడెం వారు సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి. ఈ ముగ్గుల పోటీల కార్యక్రమానికి న్యాయమూర్తులుగా వాసవి జాగృతి ఫస్ట్ లేడీ తిరివీధి వరలక్ష్మి గారు మరియు వందనపు సాయి బాల పద్మ గారు వినర్స్ నీ అనౌన్స్ చేయడం జరిగింది. గిఫ్ట్ స్పాన్సర్ శ్యామ్ రాజ్ కో హోమ్ నీడ్స్ & ఫర్నిచర్స్,

మొదటి బహుమతి గెలుచుకున్న వారికి మిక్సీ.

రెండో బహుమతి గెలుచుకున్న వారికి 5లీ కుక్కర్.

మూడో బహుమతి గెలుచుకున్న వారికి నాన్ స్టిక్ పాన్.

కన్సోలేషన్ గిఫ్ట్ స్పాన్సర్ విజయ సాయి ఫాన్సీ 1 గ్రామ్ (కోదుమూరి నాగరాజు)

## వాసవి జాగృతి క్లబ్ వారాహి దర్శి వారు సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు.












వాసవి జాగృతి క్లబ్ వారాహి దర్శి వారు సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి. ఈ ముగ్గుల పోటీల కార్యక్రమానికి న్యాయమూర్తిగా వారాహి దర్శి క్లబ్ అధ్యక్షులు లక్ష్మి సుచరిత గారు విన్నర్స్ నీ అనౌన్స్ చేయడం జరిగింది. కామన్ గిఫ్ట్ స్పాన్సర్ **కొల్లా గురువర్ధన్ గారు.**

మొదటి బహుమతి పట్టుచీర గెలుచుకున్న వారు మనోజ్ఞ.

రెండో బహుమతి ప్రెషర్ కుక్కర్ గెలుచుకున్న వారు రాజ్యలక్ష్మి.

మూడో బహుమతి హాట్ కారేజ్ గెలుచుకున్న వారు నాగలక్ష్మి.





**వాసవి జాగృతి క్లబ్ గర్తపురి వారు సంక్రాంతి సంబరాలు లో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు నిర్వహించారు.**








వాసవి జాగృతి క్లబ్ గర్తపురి వారు సంక్రాంతి సంబరాలు లో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు ఘనంగా విజయవంతం జరిగాయి. 150 మందికి పైగా హాజరైన ఈ కార్యక్రమం లో ముగ్గుల పోటీలు, డ్యాన్స్ ల తో, బొమ్మల కొలువుల తో సంబరాలు అంబరాన్ని అంటేలా చేసిన క్లబ్ ప్రెసిడెంట్ అద్దేపల్లి రాఘవేంద్రరావు, సెక్రెటరీ గొడవర్తి బాలాజీ, ట్రెజరర్ మాటూరు శ్రీకాంత్ గార్లకి అభినందనలు తెలియజేస్తున్నాము.

## వడదెబ్బ – జాగ్రత్తలు

1. ఉల్లిపాయను మెత్తగా నూరి వడదెబ్బ తగిలిన వ్యక్తి శరీరానికి పైపూతగా రాయాలి.
2. ఉదయం, సాయంత్రం పచ్చి ముల్లంగి దుంపలు తినిపించాలి.
3. చింతపండు నీటిలో నానబెట్టి రసం తీసి తాలింపు వేసి బోజనంతో పాటు తీసుకోవాలి.
4. జీలకర్ర దోరగా వేయించి పొడిచేసి అరస్పూను పొడి ఒక గ్లాసు నిమ్మరసంలో కలిపి,ఉప్పు పంచదార వేసుకొని తాగాలి.
5. పచ్చి మామిడికాయ ఉడికించి రసం తీసి పంచదార కలిపి తాగించాలి.
6. అన్నం ఉడుకుతున్నపుడు పైన తేటనీరు వంచి చిటికెడు ఉప్పు కలిపి తాగితే వడదెబ్బ నివారించబడుతుంది.




## ముఖ్య మంత్రి గారికి కృతజ్ఞతలు తెలిపిన వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్






శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తిస్తూ ప్రభుత్వ లాంఛనాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయంతీసుకున్న మన రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీనారా చంద్రబాబు నాయుడు గారికి వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఆర్యన్ వాసవి జాగృతి*VJF డా. తిరివీధి వేణుగోపాల్ గారు తమ తరుపున మరియు వాసవి జాగృతి ఇంటర్నేషనల్ సభ్యులందరి తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగినది. మరియు ప్రభుత్వం అమలు చేస్తున్న ఒక మంచి పథకానికి రాష్ట్ర పిత అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి పేరు పెట్టాలని ముఖ్యమంత్రి గారిని వాసవి జాగృతి ఇంటర్నేషనల్ తరపున రిక్వెస్ట్ చేసి మెమోరాండం ఇవ్వడం జరిగింది. వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారపూర్వకంగా నిర్వహిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ గారు, ఆ నాడు లోకేష్ గారు, చంద్రబాబు నాయుడు గారిని అదే విధంగా పవన్ కళ్యాణ్ గారిని ఒప్పించి మానిఫెస్టో లో ఈ అంశాన్ని పెట్టడం జరిగింది. మానిఫెస్టో లో పెట్టడంతోపాటు ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం 'మాఘ శుద్ధ విదియ ' తిథి నాడు నిర్వహించాలని జీవో నెంబర్ 181 ని విడుదల చేసింది ఎన్డీయే ప్రభుత్వం... నాడు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్నామనిచంద్రబాబునాయుడు తెలిపారు. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ గారిఆధ్వర్యంలో వివిధ ఆర్యవైశ్య సంఘాల నాయకులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ గారు, వాసవి జాగృతి ఇంటర్నేషనల్ అధ్యక్షులు డా. తిరివీధి వేణుగోపాల్ గారు, మరియు వివిధ ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



**జై వాసవి జై జై వాసవి**















కావలసిన వారు సంప్రదించగలరు:

**Vasavi Jagruti International**, 17-175,Indraprastha Shantigram,Vatluru,Eluru-534007

Mobile:9281144599,9281044599

# వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి విదేశీ యాత్ర






వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు, నాయకత్వ లక్షణాల కార్యక్రమాలు, వ్యాపార అభివృద్ధి కార్యక్రమాలు గడిచినటువంటి తొమ్మిది నెలల కాలంలో అత్యంత అద్భుతంగా, ప్రతిష్టాత్మకంగా నిర్వహించి అందరి మన్ననలు పొందామని భావిస్తున్నాము. ఈ కార్యక్రమాల్లో భాగంగా మన సంస్థ ఆశయాల్లో ముఖ్యమైనది స్నేహం. స్నేహపూర్వకమైనటువంటి వాతావరణాన్ని కల్పించాలనే సదుద్దేశంతో అనేక కార్యక్రమాలు సంస్థలో రూపకల్పన చేయడం జరిగింది. ఈ స్నేహాన్ని పెంపొందించుకునే కార్యక్రమంలో భాగంగా ఆహ్లాదకరమైన విదేశీ యాత్ర కార్యక్రమాన్ని డిజైన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గత అక్టోబర్లో నాలుగు రోజులు పాటు మలేషియా యాత్రను 56 మంది సభ్యులతో చక్కటి ప్లానింగ్ తో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ విదేశీ యాత్రను దిగ్విజయం చేయడం జరిగినది. మరల స్నేహాన్ని పెంపొందించే ఈ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 9 వ తేదీ నుండి 13వ తేదీ వరకు ఐదు రోజులు పాటు థాయిలాండ్ విదేశీ యాత్రను చక్కటి ప్లానింగ్ తో డిజైన్ చేయడం జరిగింది. ఈ విదేశీ యాత్రలో తప్పనిసరిగా భార్యాభర్తలిద్దరూ పాల్గొనేలా చేస్తూ వారి వైవాహిక జీవితంలో ఈ విదేశీ యాత్ర ఒక మరుపురాని జ్ఞాపకంగా మిగిలిపోవాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేయడం జరిగింది. చాలామందికి విదేశాలకు వెళ్లాలి అక్కడ ఎంజాయ్ చేయాలని ఉంటుంది కానీ భాషా సమస్య వల్ల కానీ అక్కడ ఎలా వసతులు ఏర్పాటు చేసుకోవాలి అనే ఆలోచన లేక డబ్బు ఉన్నా సరే వెళ్లలేనటువంటి పరిస్థితిలో చాలామంది సభ్యులు ఉంటారు. ఇలా గ్రూపుగా అందరం కలిసి వెళ్లడం వలన ఈ సమస్యను అధిగమించి అందరూ చక్కటి స్నేహపూర్వకమైనటువంటి వాతావరణంలో ఒక విదేశీ యాత్రకు వెళ్లి వచ్చాము అన్న సంతృప్తితో ఉండడానికి అవకాశం ఉన్న ఈ థాయిలాండ్ పరిమిత రిజిస్ట్రేషన్ లతో నిర్వహిస్తున్న ఈ విదేశీ యాత్రకు ప్రతి సభ్యులు కుటుంబంతో కలిసి రావాలని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాను.

## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారు రూపొందించి నిర్వహిస్తున్న సేవ కార్యక్రమాలు



గుప్పెడు బియ్యం



పల్లెకు పోదాం ఛలో ఛలో



విందు వినోదం



స్వచ్ఛభారత్




సహకారి (వడ్డీ లేని రుణాలు)




సామూహిక కళ్యాణమస్తు



వాసవి వ్యాపార వికాస్




ట్రైనింగ్స్ & కౌన్సెలింగ్



















# గుప్పెడు బియ్యం



వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మరియొక ప్రోగ్రాం గుప్పెడు బియ్యం పథకం. ఈ పథకం ద్వారా సమాజంలో ఉన్న పేదవారికి ఆహారాన్ని అందించాలని సదుద్దేశంతో మన ముందుకు తీసుకువచ్చిన ఒక మంచి పథకం. క్లబ్ లో ఉన్నటువంటి సభ్యులందరూ ఆహారాన్ని తయారు చేసుకునే ప్రక్రియలో భాగంగా అన్నం వండుకోవడానికి బియ్యాన్ని పక్కన పెట్టుకుంటారు. అలా పక్కన పెట్టిన బియ్యం లోంచి మీకు తోచినంత ఒక గుప్పెడు (పిడికెడు) బియ్యాన్ని ఒక క్లాత్ బ్యాగ్ లో పోసి పక్కన పెట్టుకుని, ఇలా ప్రతిరోజు ఆ బ్యాగులో పోసిన బియ్యాన్ని ప్రెసిడెంట్ గారు సూచించిన నెలలో ఒక రోజు ఆ బియ్యాన్ని ఒక వృద్ధాశ్రమానికి గాని, అనాధాశ్రమానికి గాని, ఒక స్కూలుకు కానీ, హాస్టల్ కి గాని, ఒక గుడికి గాని అందరి మెంబర్స్ దగ్గర నుండి కలెక్ట్ చేసి ఒకేసారి అందించడం జరుగుతుంది. ఇలా నెల రోజులు కలెక్ట్ చేసిన బియ్యాన్ని అలా ఇవ్వడం ద్వారా ఆ వృద్ధాశ్రమం, అనాధాశ్రమాల్లో జరిగే అన్నదాన కార్యక్రమంలో క్లబ్బులో ఉన్నటువంటి సభ్యులందరూ పాల్గొన్నట్టుగా జరుగుతుంది. అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అన్న పెద్దవారి సూచనలను పాటిస్తూ మనకు ఆత్మ సంతృప్తి కలిగే ఈ మహత్తర కార్యక్రమానికి క్లబ్లో ఉన్నటువంటి ప్రతి సభ్యుడు క్లబ్ అధ్యక్షునికి సహకరించి ఈ గుప్పెడు బియ్యం కార్యక్రమంలో పాలుపంచుకోవాలని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాము.

## వాసవి జాగృతి క్లబ్ గ్రేటర్ అజిత్ సింగ్ నగర్ ప్రమాణ స్వీకారం








వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో కృష్ణ జిల్లా చార్టర్ గవర్నర్ An. అలమూరి అమర్ నాథ్ గారి నాయకత్వంలో జనవరి 19వ తేదీన వాసవి జాగృతి క్లబ్ గ్రేటర్ అజిత్ సింగ్ నగర్ నూతన క్లబ్ ను An.పులికొండ హనుమంతరావు





అధ్యక్షతన వాసవి జాగృతి క్లబ్ గ్రేటర్ అజిత్ సింగ్ నగర్ క్లబ్ ప్రమాణ స్వీకార కార్యక్రమం వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణమండపం, అజిత్ సింగ్ నగర్, విజయవాడ నందు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్ An. వాసవి జాగృతి*VJF తిరివీధి వేణుగోపాల్, చార్టర్ గవర్నర్ An.ఆలమూరి అమర్ నాథ్, వాసవి జాగృతి సభ్యులు మరియు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి భరోసా




వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా ఉల్లికల్లు అనే గ్రామానికి చెందిన మన ఆర్యవైశ్య సోదరుడు భవనాసి జయ శంకరయ్య, వీరలక్ష్మి దంపతుల ఆర్థిక పరిస్థితి చాలా దయనీయంగా ఉన్న విషయం వాసవి జాగృతి ఇంటర్నేషనల్ కు తెలిసింది. వెంటనే వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లో ఉన్న సభ్యుల దాతృత్వం ద్వారా 6100.00 మొత్తాన్ని వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ICC ఆఫీసర్ An. సుంకు చంద్రశేఖర్ గారు మరియు ఆర్యవైశ్య సోదరులు వారి ఇంటి వద్దనే ఆ మొత్తాన్ని అందజేయడం జరిగింది. వారు ఈ దాతృత్వాన్ని అందించిన సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఇంత చక్కటి కార్యక్రమానికి సహకరించిన వాసవి జాగృతి ఇంటర్నేషనల్ సభ్యులకు శ్రీ వాసవి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ...

## సౌందర్యానికి చిట్కాలు

1. పళ్ళు శుభ్రంగా తెల్లగా ఉండాలంటే వారానికోసారి వాటిని టేబుల్ సాల్ట్ తో కానీ బేకింగ్ సోడాతో కానీ తోముకోవాలి.
2. కమలాఫలం రసంతో కొద్దిగా తేనె కలిపి చేతులకు రాసుకున్న అరచేతులు మృదువుగా తయారవుతాయి.



3. నారింజ తొక్కలను నీడలో ఆరబెట్టి, పొడిచేసి నీటిలో కలిపి మొహానికి రాస్తే మొటిమలు తగ్గుముఖం పట్టి, జిడ్డు కారడం తగ్గుతుంది.
4. టమోటా రసం చర్మానికి రాసుకుంటే స్వేద గ్రంధులో పేర్కొన్న మురికిని శుభ్రపరిచి చర్మం నిగనిగలాడేలా చేస్తుంది.
5. చేతులు పసుపు తేలడానికి నిమ్మరసం రోజ్ వాటర్ గ్లిజరిన్లను సమానంగా కలిపి ఆ ద్రవంతో చేతులు రుద్దుకుంటే చేతులు అందంగా కనబడతాయి.

## కృష్ణాజిల్లాలో వాసవి జాగృతి నూతన క్లబ్ శ్రీ ధనలక్ష్మి విజయవాడ, శ్రీ లక్ష్మి విజయవాడ,అజిత్ సింగ్ నగర్, పితృదేవోభవ ప్రమాణస్వీకారం








వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లోని V001J జిల్లా కు ఒక గొప్ప శుభదినం. 26-1-25 న 3 గంటల నుండి 8 గంటల వరుకు ఏలూరు రోడ్ లోని హోటల్ లీలా గ్రాండ్ నందు నాలుగు నూతన క్లబ్ ల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకరాలు మరియు రిపబ్లిక్ డే వేడుకలు అద్భుతంగా జరిగాయి. ఈ క్లబ్ లు రావడానికి సహకారం అందచేసిన An. తొండెపు రాధ గారికి మరియు An. సత్యనారాయణ గారికి మరియు ప్రతి ఒక్కరికి ధన్యవాదములు. మా నూతన క్లబ్ ల అధ్యక్షులుకి, కార్యదర్శిలుకి, కోశాధికారిలుకి మరియు సభ్యులకి శుభాకాంక్షలు. అలాగే వాసవి జాగృతి ఇంటర్నేషనల్ జండా ప్రతి చోట ఎగరాలని కోరుకుంటున్నాము.





# వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే సందర్భంగా పలు జిల్లాలో జండా వందనం వేడుకలు







వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఆఫీస్ నందు రిపబ్లిక్ డే వేడుకలు





వాసవి జాగృతి క్లబ్ జంగారెడ్డిగూడెం వారి ఆధ్వర్యంలో ఎం.పీ.పీ స్కూల్ నందు రిపబ్లిక్ డే వేడుకలు






వాసవి జాగృతి క్లబ్ పరవాడ గవర్నమెంట్ ఎలిమెంటరీ స్కూల్లో రిపబ్లిక్ డే వేడుకలు






వాసవి జాగృతి క్లబ్ గ్రేటర్ అజిత్ సింగ్ నగర్ LBS నగర్ వికలాంగుల హాస్టల్ లో రిపబ్లిక్ డే వేడుకలు






వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ  మొగల్రాజపురం లోని సి ఎస్ ఐ  స్కూల్ లో వేడుకలు





వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వినాయక స్వామి పాఠశాల నందు రిపబ్లిక్  డే వేడుకలు





వాసవి జాగృతి క్లబ్ అనకాపల్లి ఆద్వర్యం లో గణతంత్ర వేడుకలు






వాసవి జాగృతి క్లబ్ గర్తపురిఆధ్వర్యంలో గుంటూరు పట్టాభిపురం హైస్కూల్ 76వ గణతంత్ర వేడుకలు

# ఒక నీతి కథ



ఒకానొక ఊరిలో ఒక చెట్టుకొమ్మ మీద ఒక చిలుక వుంది. అది తన పిల్లలు పెద్దవవుతుండడంతో బయటకువెళ్లి ఏదైనా అపాయంలో పడతాయేమోనని భయపడి, ఒకరోజు రెపరెపా రెక్కలు కొట్టుకుంటూ ఎగరడానికి ప్రయత్నిస్తున్న పిల్లల్ని చూసి పిల్లలారా.., రండి! మీకొక మంచి పాట నేర్పిస్తాను అంది. సంతోషంతో ఎగురుకుంటూ వచ్చిన పిల్లలకు, **వేటగాడొస్తున్నాడు జాగ్రత్త..! గింజలు విసురుతాడు జాగ్రత్త..! వలవేస్తాడు జాగ్రత్త..! పట్టుకుంటాడు జాగ్రత్త..! మెడ విరుస్తాడు జాగ్రత్త.. ! అనే పాటనేర్పింది.** అతి త్వరలోనే ఆ పాటని చక్కగా నేర్చేసుకున్న ఆ పిల్లలు బహురమ్యంగాపాడటం మొదలుపెట్టాయి. హమ్మయ్యా! వేటగాడొచ్చినా నా పిల్లలకి ఇంకేం పరవాలేదు. అనుకొని వేట కొరకు అడవుల లోకి తుర్రున వెళ్ళిపోయింది, ఆ తల్లి చిలుక. ఈలోగా రానే వచ్చాడు వేటగాడు. వాడిని చూడగానే, చిలుక



పిల్లలు వేటగాడొస్తున్నాడు జాగ్రత్త..! అని పాడసాగాయి. అది విన్న వేటగాడు హడలిపోయి, చెట్టు చాటున నక్కి, పోనీ గింజలు విసిరిచూద్దాం.. అని గింజలు విసిరాడు. వెంటనే ఆ చిలుక పిల్లలు గింజలు విసురుతాడు జాగ్రత్త..! అని పాడసాగాయి. ఆశ్చర్యపడ్డ వేటగాడు ఏంచెయ్యాలో అర్థం కాక వలవేసాడు. ఈలోగా వలవేస్తాడు జాగ్రత్త..! అని పాడుతూ, ఆ చిలుకలు అతడు విసిరిన వలపై వ్రాలాయి. పాడుకుంటూ, గింజలు తింటున్న చిలుకల్ని ఒక్కక్కటిగా పట్టుకొని మెడవిరుస్తుంటే, ఇంకా పాడుతున్న ఆ చిలుకలు మెడవిరుస్తాడు అంటూనే చచ్చిపోయాయి. అయ్యో... ఈ చిలుకలు పాట అయితే నేర్చుకున్నాయి గాని, దాని లోని అర్థాన్ని గ్రహించుకోలేదు.

## కథ సారాంశం

మన పిల్లల చదువులు కూడా ఇలాగే వున్నాయి. పిల్లలే కాదు, మనమందరము కూడా! నేడు మనమందరమూ, చక్కని, పాటలు, మంత్రాలు, పురాణాలు, ప్రవచనాలు, వేదాలు, సహస్రనామాలు, వింటున్నాము, చదువుచున్నాము. పాటించ (ఆచరించ) కుండా వదిలేస్తున్నాము. నాకు తెలిసి దేముడు, ఋషులు వాటిని పాటించ (ఆచరించ) మన్నారు గాని, 10 సార్లు చెయ్యి, మండలం చెయ్యి, లక్ష సార్లు చెయ్యి అని ఎక్కడా చెప్పినట్లు లేదు . అవి, మనం సృష్టించుకున్నవి.మనలాగే చిలక పిల్లలు బాగా పాడటం నేర్చుకున్నాయి గాని, అర్థాన్ని గ్రహించక పాపం చనిపోయాయి.భగవద్గీతను ప్రవచించే పెద్దవారు కూడా, ఇది పారాయణ గ్రంథం కాదు, అనుష్ఠాన గ్రంథం అంటారు. ఆచరణలో పెట్టలేనివి ఎన్ని వల్లించినా వృథాయే కదా!ఆచరణపర్యంతం ఉండాలి, మనం నేర్చుకునే మంచేదైనా!!ఆచరణాత్మక విధానమైన హార్ట్ ఫుల్ నెస్ ధ్యానాన్ని సాధనచేద్దాం.

**సేకరణ : An. VJF* తిరివీధి వరలక్ష్మి**







ISO International Organization for Standardization













# Registrations & Permissions

**All birds find shelter during a rain. But eagle avoids rain by flying above the clouds. Problems are common, but attitude makes the difference.**

**-A.P.J. Abdul Kalam**

# గాంధీ వర్ధంతి సందర్భంగా పలు జిల్లాలో సేవ కార్యక్రమం నిర్వహించిన వాసవి జాగృతి ఇంటర్నేషనల్ సభ్యులు





వాసవి జాగృతి క్లబ్ జంగారెడ్డిగూడెం గాంధీ వర్ధంతి వేడుకలు ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో








వాసవి జాగృతి క్లబ్ గ్రేటర్ అజిత్ సింగ్ నగర్ ఆధ్వర్యంలో గాంధీ గారి వర్ధంతి







వాసవి జాగృతి క్లబ్ గర్తపురి ఆధ్వర్యంలో గాంధీ గారి వర్ధంతి వేడుకలు






వాసవి జాగృతి క్లబ్ చోడవరం ఆధ్వర్యంలో MPUP వద్ద గాంధీ గారి వర్ధంతి వేడుకలు





వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ నివాళులు






వాసవి జాగృతి క్లబ్ అజిత్ సింగ్ నగర్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులు






వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులు






వాసవి జాగృతి క్లబ్ నవనంది ఆధ్వర్యంలో గంధిచౌక్ కూడలి మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల

# మన పండుగలు సంప్రదాయాలు చేయవలసిన విధానాలు

## పుష్యమాసంలో మొదటిగా ముక్కోటి ఏకాదశి

పుష్య మాసంలో పూర్ణిమకు ముందు వచ్చే ఏకాదశినే ముక్కోటి ఏకాదశి అందరు. దీనినే వైకుంఠ ఏకాదశి అని కూడా అంటారు. విష్ణుమూర్తికి ఎంతో ఇష్టమైనది ఈ వైకుంఠ ఏకాదశి. ఈరోజు వైకుంఠంలో మూడు కోట్ల దేవతలు శ్రీమన్నారాయణుని దర్శించి సేవించుకుంటారు. అందువలన దీనికి ముక్కోటి ఏకాదశి అని పేరు వచ్చింది. దేవాలయంలో మామూలు రోజులలో ఉత్తర ద్వారాలు మూసి ఉంచుతారు. ముక్కోటి ఏకాదశి రోజున మాత్రమే ఈ ద్వారాలు తెరుస్తారు. భక్తులు సూర్యోదయానికి ముందే నిద్రలేచి స్నాన సంధ్యాదులు ముగించుకొని ఉత్తర ద్వారం ద్వారా దేవాలయానికి వెళ్లి దైవదర్శనం చేసుకోవాలి.





ఈ రోజు దైవ దర్శనం చేసుకుంటే ఆ పరమాత్మ అనుగ్రహం సంపూర్ణంగా లభిస్తుంది. భద్రాచలంలోనూ తిరుమల క్షేత్రాల్లో ఈ ఉత్తర ద్వారా దర్శనం విశేషంగా జరుగుతుంటుంది. తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి బంగారు వాకిలిలో జేగంటలున్న ప్రదేశానికి ఎడమప్రక్కగా ముక్కోటి ప్రదక్షిణం అని రాసి ఉంటుంది కూడా. దేవాలయంలో మూలవిరాట్టుకి చుట్టూరా ఉన్న నాలుగు వైపుల గోడలకి సరిగా సమాంతరంగా మరో ప్రాకారం ఉంది. ఆ నాలుగు గోడలకి మధ్య ఉన్న ప్రదక్షిణకారపు తోవనే ముక్కోటి ప్రదక్షిణం అంటారు. ఈ ప్రదక్షిణాన్ని ఈ రోజే చేసి స్వామిని ఉత్తరం వైపు నుంచి భక్తులు వచ్చి దర్శిస్తారు.





## VJI వారి వ్యక్తిత్వ శిక్షణ కార్యక్రమం






వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో విజయనగరంలో గల గవర్నమెంట్ స్కూల్ నందు కోచ్ ఆర్యన్ పొట్ల స్వప్న గారు విజేత అను వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమమును నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా విధ్యార్ధులు ఆత్మ విశ్వాసాన్ని ఎలా పెంపొందించుకోవాలి. ఏకాగ్రత ఎలా పెంచుకోవాలి. లక్ష్యాలను ఎలా చేరుకోవాలి. సమయం యొక్క విలువను తెలుసుకొని ఎలా గెలవాలి. అనే అంశాలపై విద్యార్థిని విద్యార్థులకు శిక్షణనిచ్చారు. చక్కటి విజేత శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించిన వాసవి జాగృతి ఇంటర్నేషనల్ కోచ్ ఆర్యన్ పొట్ల స్వప్న గారికి స్కూలు యాజమాన్యం ధన్యవాదాలు తెలియజేశారు.

---

## నయనాల చిట్కాలు

1. వయసు రీత్యా ఒత్తిడివల్ల కంటి చుట్టూ నల్లవలయాలు,ఉబ్బు, ముడతలు ఏర్పడతాయి. కళ్ళ కింద వలయాలు వార సత్వంగా కూడా రావచ్చు. రాత్రిళ్ళు నిద్ర లేకపోవడం, పోషకా హార లోపం, శరీర బరువు తగ్గించుకోవడానికి, ప్రయాస ఇవన్నీ నల్ల వలయాలు ఏర్పడటానికి కారణాలు.




2. రెటినల్, సిరమైడ్స్, ఆల్ఫా, హైడ్రాక్సీ యాసిడ్ ఉన్న క్రిముల్ని తగినంత మోతాదులో వాడండి. కంటి చుట్టూ నల్ల వలయాలు ఏర్పడితే, విటమిన్ 'కె' ఉన్న క్రిముల్ని, జెల్ ని వాడండి.
3. ఉదయాన్నే ముఖం కడుకునేటప్పుడు చన్నీళ్లతో, కంటి రెప్పల మీద ఎక్కువ నీరు కొట్టుకుంటూ (కళ్ళు మూసి) ఉంటే కంటికి ప్రసరణ చక్కగా జరిగి కళ్ళు మిల మిలా మెరుస్తాయి.
4. కళ్ళకింద ఉబ్బినట్లుంటే బంగాళా దుంపని తురిమి కనురెప్పలకు రాస్తే కొద్దికాలం లోనే మంచి ఫలితం కనిపిస్తుంది.
5. క్యారెట్ రసం తరుచూ త్రాగుతున్న వారికి కళ్ళు ఆరోగ్యంగా ఉంటాయి.

## వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ వారి సేవా కార్యక్రమాలు




అరటి పండ్లు, స్వీట్స్ పంపిణీ




నిరుపేదలకు బట్టలు పంపిణీ




టిఫిన్స్, సంచులు పంపిణీ



గర్భిణీ మహిళకు సీమంతం




దుప్పట్లు పంపిణీ




25kg ల బియ్యం పంపిణీ



టిఫిన్స్ పంపిణీ




రగ్గులు మరియు టీ షర్ట్స్



బాగ్స్ పంపిణీ

# వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ వారి సేవా కార్యక్రమాలు



నేతి అరిసెలు



చేనేత చీరలు పంపిణీ



గోసేవ కార్యక్రమం



స్టీల్ ప్లేట్లు,గ్లాసులు పంపిణీ



పాంచజన్యం పుస్తకాలు అందజేశారు



అరటిపండ్లు పంపిణీ



10కేజీల బియ్యం పంపిణీ



శివలింగాల తయారీ



పంజాబీ డ్రస్సులు పంపిణీ

## వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ వారి సేవా కార్యక్రమాలు


మధ్యాహ్న భోజనం ఏర్పాటు


హరిహర నామా మృతం


వాటర్ బాటిల్స్ పంపిణీ


ఇంటి గోడ బాగు చేసుకోవడానికి సిమెంట్,ఇసుక, అందించారు


హరిహర నామామృతం


శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం శుభ్రం చేసి ముగ్గులు వేయడం జరిగింది


స్టీల్ ప్లేట్లు మరియు గ్లాసులు పంపిణీ

వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా

విజయవాడ వారి 30 రోజుల నిరంతర

సేవా కార్యక్రమాలు.

జై వాసవి జై జై వాసవి

## అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా పలు జిల్లాలో నిర్వహించిన పూజా కార్యక్రమాలు



వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఆఫీస్ ఏలూరు నందు అమ్మవారు కొలువై ఉన్నారు.



వాసవి జాగృతి గ్రేటర్ అజిత్ సింగ్ నగర్ తరపున పైపులరోడ్ సెంటర్ దగ్గర ప్రసాదం పంపిణీ.




వాసవి జాగృతి క్లబ్ సింగగుడెం వారు అమ్మవారి కుంకం పూజలు నిర్వహించడం జరిగింది.



వాసవి జాగృతి క్లబ్ చోడవరం వారు అమ్మవారికి పాలాభిషేకం మరియు పూజలు చేశారు.





వాసవి జాగృతి క్లబ్ పరవాడ అమ్మవారికి కుంకుమ పూజలు చేసి ప్రసాదాలు వితరణ చేశారు.





వాసవి జాగృతి క్లబ్ హనుమాన్ జంక్షన్ వారు అమ్మవారికి పాలాభిషేకం మరియు పూజలు చేశారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ వారు పూజలు నిర్వహించి గోసేవ చేశారు..





వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారు అమ్మవారికి పూజలు నిర్వహించడం జరిగింది.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జీవిత చరిత్ర

భజే శ్రీ వాసవి దేవి బ్రహ్మ విష్ణు శివాత్మికం. పరాశక్తిం, జగర్ధాత్రియం కన్యకా పరమేశ్వరి నమస్తే వాసవి దేవి, నమస్తే విశ్వపావని, నమస్తే ప్రశంభత్యే, శ్రీ మాత్రే నమోనమ:

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పురాణ గాధ విన్నవారికి, చదివినవారికి సకల సౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌఖ్యాలు లభిస్తాయి. వైశ్యుల ఆరాధ్య దైవంగా వెలుగొందిన శ్రీ వాసవి అమ్మవారి యొక్క జీవిత చరిత్ర ఒక పురాణ గాధే కాదు ఆత్మరక్షణకై అగ్ని ప్రవేశం చేసి, విశ్వరూపం చూపి, తనను మోహించిన రాజు తన శాపంతో తలపగిలి చనిపోయేటట్లు చేసిన మహిమా ప్రధాయిని.



భారతావనిలోని నైమిశారిణ్యంలో మునులు యాగాలు చేస్తుండగా ఒక రోజు తపోసంపన్నుడైన శౌనిక మహర్షి అక్కడకు విచ్చేసారు. శౌనిక మహర్షి రాకకు మునులు ఆనందపడి వారిని సగౌరవంగా పూజించి వారిని ఈ విధంగా అడిగారు " ఓ మునీశ్వరా తమ చక్కని వాక్కులతో అష్టాదశ పురాణాలు గురించి తెలుసుకుని పుణ్యులమైతిమి. ఇపుడు వైశ్య ధర్మాలను, వారి జన్మ వృత్తాంతాలను తెలుసుకోవాలనుకుంటున్నాము. కావున మాకు మీరు తెలియచేయమని " కోరారు. మునుల ప్రార్ధనను మన్నించి ఇలా చెప్పసాగారు " ఓ బ్రహ్మ కుమారులారా, మీరు శివానుగ్రహంతో, స్నేహ సంపత్తితో భూలోకంలో చిరకాలం వర్ధిల్లండి " అని దీవించారు. బ్రహ్మదేవుని కోరికపై భూమిని చేరిన వైశ్య పుత్రులు నిరహంకారులై, నిశ్చల హృదయులై, శివ సాన్నిత్యం కోరి ప్రకృతిని తలుచుకొని శివుని ప్రసన్నం గావించుకున్నారు. ఆ వైశ్య పుత్రులు కోరినట్లుగానే శివుడు వారిని వెంట తీసుకుని కైలాసాన్ని ప్రవేశించారు. కైలాసవాసులై, నిష్టాగరిష్టులై శివ పూజలో వెలుగొందుతున్న సమయాన ఒక విచిత్ర సంఘటన జరిగింది. కైలాసంలో నివశిస్తున్న వైశ్య మునులలో శంభు శ్రేష్ఠి అనే వైశ్యరత్నానికి మణివలే వెలిగే ఒక పుత్రిక కలదు. అమె పేరు దేవకి. అందాల ఆ కన్యకా మణి గుణము, అందము, భక్తి అన్నింటిలో సాటిలేనిదిగా అందరికీ ఆదర్శంగా నిలిచింది. ఒకనాడు శివసేవకై దేవకి బయలు దేరగా మార్గమధ్యంలో చిత్రకంఠుడు అనే గంధర్వుడు అమె అందాన్ని చూచి, ఆ కన్యను పెండ్లాడతానని అమె తండ్రి శంభుశ్రేష్ఠిని కోరాడు. మధ్యంతరుడు ఎంతగొప్పవాడైననూ కన్యను ఇచ్చుట పాపము. గంధర్వుడవైన నీతో వైశ్య పుత్రికకు కళ్యాణమా! కోరతగదు నీ ఉద్ధేశ్యం మార్చుకోమని పలికాడు.

శంభుశ్రేష్ఠి మాటలు ఆ గంధర్వునకు ఆగ్రహం కలిగించాయి. అంతట యుక్తాయుక్తాలు

మరిచి నా కోరిక మన్నించక విరహాగ్నిలో నన్ను మ్రగ్గనట్లుగా చేసిన మీరు భూలోక వాసులు అగుదురు గాక మరియు ఆ కన్యక మూలముగా మీరు అగ్నికి ఆహుతులై మసి అగుదురు గాక అంటూ వారిని శపించాడు. ఆ శాపం విన్న శంభుశ్రేష్ఠి కామాంధుడవై ఆలోచనారహితుడవై శపించిన నీవు భూలోకంలో జన్మించి మా కుల కన్యనుగాంచి, విరహాగ్నిని పొంది ఆమె శాపంతో తల పగిలి చనిపోదువుగాక అని చిత్రకంఠుని శపించాడు.

అనంతరం కైలాసంలో పరమశివుడు పార్వతిని పెండ్లాడి వేడుకలు చేసుకుంటూ ఉండగా దేవతలు, సభకు విచ్చేసిన ప్రముఖులు అందరూ అమూల్యమైన కానుకలు తేగా, భూలోక వాసులు మాత్రం ఏమి తీసుకురాలేదు. దానికి కారణం తెలుపమని పరమేశ్వరుడు కుభేరుని ప్రశ్నించగా అపుడు కుభేరుడు పరమేశ్వరా తారకాసురుని ఉపద్రవం వలన భూలోక వాసులు కష్టాల్లో ఉన్నారు. ముఖ్యంగా వాణిజ్యం వృత్తిగా గల వైశ్యపుంగవులు తపస్సు చేసి మీ కృపచే కైలాసం చేరుకోవడం వలన భూలోకంలో వాణిజ్యాలు, పుణ్య కార్యాలు తగ్గి నిరుపేదలై ఉన్నారు అని చెప్పాడు. అపుడు దేవదేవుడు, పార్వతిదేవి ఆలోచించి వైశ్యపుంగవులు తిరిగి భూలోకంలో నివశించే ఏర్పాటు చేయమని కుభేరుని కోరారు. వెంటనే పరమశివుడు వైశ్య ప్రముఖులను పిలిపించి ఓ వైశ్య ప్రముఖులారా! భూలోకంలో అష్టైశ్వర్యాలు, దేశ సౌభాగ్యాలు శోభిల్లటానికి మీరు తిరిగి భూలోకానికి వెళ్ళవలసి ఉన్నదని చెప్పారు. అంత శివుని ఆనతి విన్న ఆ వైశ్య పుంగవులు పరమేశ్వరా మేము చేసిన పాపము ఏమిటి? నీ పాద సేవకై కైలాసాన్ని చేరిన మమ్మల్ని వెళ్ళిపొమ్మని ఆజ్ఞాపించుట ఏలా? మమ్మల్ని కరుణించండి అంటూ ప్రార్థించారు.

అపుడు ఆ పరమేశ్వరుడు మీరు పెనుగొండలో 714 గోత్రములు గల వైశ్యులుగా అష్టైశ్వర్యాలతో, భోగభాగ్యాలతో, సిరిసంపదలతో వెలుగొందునట్టుగా, మరో కైలాసమా అన్నట్టుగా ఏర్పరిచి అక్కడ నివశించి ధన్యులుకండి అని దీవించారు. అలా పెనుగొండలో వైశ్యులు 714 గోత్రాలతో ఆనందంగా ఉన్న సమయంలో పెండ్లికుల గోత్రంలో జన్మించిన సకల గుణ సంపన్నుడైనట్టి కుసుమశ్రేష్ఠి, ఆయన భార్య పతివ్రతా శిరోమణియగు కుసుమాంబ దంపతులు సంతానములేక



చింతిస్తూ ఉన్నారు. ఒకరోజు ఆ దంపతులు వారి కుల గురువైన భాస్కరాచార్యులు వారిని వారి ఇంటికి ఆహ్వానించి సగౌరవంగా ఆదరించి, పూజించి వారికి సంతానం కలిగే మార్గం చూపమని ప్రార్థించారు. అంత భాస్కరాచార్యులు వారితో మీరు విచారించవలసిన పనిలేదు. సాక్షాత్తు ఆ జగదీశ్వరియే మీ ఇంట జన్మిస్తుంది కాని శ్రీమన్నారాయణుని పుత్రునిగా పొందడానికి దశరథ మహారాజు పుత్రకామేష్ఠి యాగం చేసారు. కావున మీరు కూడా అట్టి యాగం చేసిన మీ కోరిక

ఫలిస్తుంది అని చెప్పారు. భాస్కరాచార్యులు తెలిపినట్లుగా కుసుమశ్రేష్ఠి తన భార్య కుసుమాంబతో కలిసి ఒక సుముహూర్తాన పుత్రకామేష్టి యాగాన్ని చేసారు. వారి భక్తి శ్రద్ధలకు ముగ్ధుడై అగ్ని



దేవుడు ప్రత్యక్షమై వారికి సంతాన ప్రాప్తికై పాయసం ఇచ్చారు. పాయసం తీసుకున్న ఆ దంపతులకు క్రీస్తుపూర్వం **2617** సంవత్సరం వైశాఖ మాసం శుద్ధ దశమి శుక్రవారం పునర్వసు నక్షత్రాన వారికి ఒక పుత్రిక, ఒక పుత్రుడు జన్మించారు. సర్వాభరణ భూషితయై, కోటి కాంతుల ప్రకాశంతో వెలుగొందు తున్న ఆ పుత్రికను చూసి వారు సాక్ష్యాత్తు జగదీశ్వరి తమ ఇంట జన్మించిందని అనేక పూజలు చేసారు. **11**వ రోజున వారివురికి నామకరణం జరిపించారు. భాస్కరా చార్యులు వారు వారి జన్మ జాతక చక్రాన్ని, జన్మ నక్ష త్రాన్ని చూసి బాలునకు విరూపాక్ష శ్రేష్ఠి అని, బాలికకు వాసవాంబి అని పేరు పెట్టారు. దినదిన ప్రవర్ధమానమై వారు పెరుగుతున్నారు. వాసవి ముద్దుల గుమ్మగా, అంద చందాల యువరాణిగా, చూపులకు కనుల పర్వంగా ఎదిగింది.





కుసుమ శ్రేష్ఠి వాసవాంబికకు వివాహము చెయాలని తగిన వరునికై వెతుకుతున్న సమయంలో ఒకనాడు మహేంద్రవరం రాజధానిగా పాలిస్తున్న చంద్రవంశపు రాజైన విష్ణువర్ధనుడు దిగ్విజయ



యాత్రను సాగించి తిరుగు ప్రయాణంలో పెనుగొండ సమీపంలో ఉన్న ఒక ఉద్యాన వనంలో బస చేశాడు. ద్వితీయ స్వర్గంలా కనిపిస్తున్న ఆ పట్టణం గురించి విని చూడవలెనని ఆతృత పడ్డాడు. అది తెలుసుకున్న పెనుగొండలో ప్రముఖులైన వైశ్యులు రాజుకు అమూల్యమైన బహుమతులు ఇచ్చి తమ పట్టణాన్ని దర్శించి, తమ ఆతిధ్యాన్ని స్వీకరించమని కోరారు. మహారాజు విష్ణువర్ధనుడు ఆనందంతో తన పరివారంతో బయలుదేరి మొదట నగరేశ్వర స్వామిని దర్శించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి నగర దర్శనానికి సాగారు. విష్ణువర్ధన మహారాజుని చూడాలని ప్రజలు వీధులు యందు బారులు తీరి నిలబడి ఉన్నారు. క్రమంగా రాజు గారు కుసుమశ్రేష్ఠి నివసించే వీధిలోనికి ప్రవేశించారు. ఆ సాయంసమయంలో వాసవాంబ నగరేశ్వర స్వామి దర్శనానికి చెలికత్తెలతో దేవాలయానికి బయలుదేరింది. అపురూప లావణ్య సౌందర్యంతో మెరుపుతీగలా సాగిన

ఆ కన్యక రూపం విష్ణువర్ధనుడు సమ్మోహితుడను చేసింది. అప్సరసల అందాన్ని తలదన్నే ఆ మంగళ స్వరూపిణి ఎవరు వివాహితయా..లేక కన్యక అంటూ అక్కడ ఉన్న వైశ్య పుత్రులను అడిగాడు. వారు రాజుగారి ఆంతర్యం కనుక్కొని కొంచెం భయంతో సమాధానం తెలుపుతూ, ఆమె సాక్షాత్తు ఆ జగదీశ్వరి వర పుత్రిక వాసవి అంటూ ఆ కన్యక జన్మవృత్తాంతం తెలియచేసారు. విష్ణువర్ధనుని హృదయ ఫలకంపై ఆమె రూపం చెదరటం లేదు. ఆమెను మోహించిన వాడై ఆ కన్యకను పొందాలనే నిశ్చయంతో ఉన్నాడు. రాజు గారి అభిష్టాన్ని గమనించిన వారి మంత్రి విజయసింహుడు వియ్యంతోనైనా, కయ్యంతోనైనా సరే మహారాజా ఆ కన్యతో మీకు పెండ్లి ఏర్పాట్లు కావిస్తానని




పలికాడు. మరునాడు కుసుమశ్రేష్ఠిని పిలిపించి రాజు గారి కోరికను వినిపించాడు. అపుడు మా వారి సమ్మతం, కన్యక అంగీకారం తెలుసుకుని మీకు తెలియచేస్తానని బదులు పలికాడు. అదేవిధంగా కుసుమశ్రేష్ఠి తన బంధువులను, ప్రముఖులను సమావేశపరచి కర్తవ్యం తెలియచేయమని అడిగాడు. వారిలో కొంతమంది మహారాజు అల్లుడుగా దొరకడం అదృష్టమని అంటే, విజ్ఞులైన మరి కొందరు రాజు గారి కోరిక తగదని, అన్యకులస్తుడు ఎంత గొప్పవాడైనా కన్యకను ఇచ్చుట మంచిది కాదని తీర్మానించారు. కానీ సైన్యసమేతంగా ఉన్న రాజు నుండి ప్రమాదం ఎదుర్కొనడానికి ఉపాయం అలోచించి త్వరలో మా యొక్క అభిప్రాయాన్ని తెలియచేస్తామని తెలిపారు.

విష్ణువర్ధన మహారాజు రాజధానికి చేరుకున్న మరునాడు వైశ్యులందరూ వారి కుల గురువైన



భాస్కరాచార్యులను కలిసి వారి సలహా మేరకు ఒక మహాసభ జరుపుకుని పరిస్థితిని చెప్పుకున్నారు. 612 గోత్రికులు రాజు కోరికను మన్నించినా పర్లేదు అని అన్నారు. కాని 102 గోత్రికులు వర్ణ సంకరణా నికి ఒప్పుకోలేదు. ధర్మాన్ని కాపాడుకోవడానికి రాజు గారికి కన్యను ఇవ్వడం కుదరదని భాస్కరాచార్యులు రాజుగారికి రాయభారం పంపారు. కామమనస్కుడై,



వికల హృదయుడై ఉన్న రాజు ఏది ఏమైననూ కన్యక నా భార్య కావలసినదే నా కోరికను ఆపడం మీ వల్ల కాదు అని బెదిరించారు. రాజు గారి నుండి రాబోయే ఆపదకు భయపడి 612 గోత్రాలవారు కన్యకను రాజుగారికి ఇచ్చి వివాహం చేసి ప్రాణాలు కాపాడుకుందాం అని పలికారు. అపుడు భాస్కరాచార్యుల వారు వాసవి కన్యక జన్మ వృత్తాంతము

తెలిపి, కుల ధర్మాన్ని నిలబెట్టడానికై వాసవితో పాటు మీరు కూడా అగ్ని ప్రవేశం చేయాలని



కోరారు. వారు వాసవిని అభిప్రాయం కోరగా మూర్ఖుడైన, కామమోహితుడైన మహారాజు కోరికను మన్నించను. పెద్దలు అనుమతిస్తే అగ్నిప్రవేశం చేస్తానని పలుకుచూ, అగ్ని ప్రవేశానికి జంకుతున్న 612 గోత్రాలవారిని ఊరు విడిచి వెళ్ళమని ఆజ్ఞాపించింది. నాతో



పాటు అగ్రిప్రవేశం చేస్తున్న ఈ 102 గోత్రాల వారు మోక్షం పొందుతారని కూడా పలికింది. దు:ఖ భారంతో ఉన్న వారికి తన విశ్వరూపం దర్శింపచేసింది. ఎన్నో బోధనలు చేసింది. ఏడు పగళ్ళు, ఏడు రాత్రులు తన దివ్య దర్శనం తో పాటు ఉపదేశాలను బోధించింది. ఆపై 103 అగ్ని గుండాలు సిద్ధం చేయబడ్డాయి. కడసారిగా అందరూ నగరేశ్వర స్వామిని ప్రార్థించుకున్నారు. వాసవి అగ్ని ప్రవేశం చేయబోతూ ఎవరి మూలంగా ఈ 102 గోత్రిల వారు నాతో అగ్నికి ఆహుతి అవుతున్నారో ఆ మూలకారకుడు ఈ వార్త విన్నంటనే తలపగిలి చనిపోవుగాక అని శపించింది.



అంతేకాక ఈ 102 గోత్రాలవారు ఆర్యవైశ్యులై సిరిసంపదలతో తులతూగుతూ వర్ధిల్లితూ చరితార్థులవుతారని దీవెనలు ఇచ్చింది. కన్నులు కన్నీరు నిండగా ధర్మరక్షణార్థియై క్రీస్తుపూర్వం 2628వ సంవత్సరం మాఘశుద్ధ విదియ నాడు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అగ్నిగుండంలో ప్రవేశించింది. ఆ సమయంలో శంకరుడు ప్రత్యక్షమై ఆమెను తన తొడపై కూర్చుండబెట్టికుని అగ్నిగుండం మధ్యలో ప్రకాశిస్తూ కనిపించారు. కన్యగా నిలిచి ధర్మ సంస్థాపనార్థం అగ్ని దీప్తియై వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి చరిత్ర పుణ్యప్రదమైనది.



వ్యాసకర్త : An.VJF* తిరివీధి వరలక్ష్మీ